


# వచ్చినాడు

## అరిగె రామారావు

ప్రొద్దు జారిపోయింది. చిమ్మచీకటు ముసురుకొంటున్నాయి. పూర్ణ గర్భిణి లాగా నిండుగా, విశ్వలంగావున్న భోగం పాని రేవులో పుడిసెడునీళ్ళు త్రాగి, తడిసిన రెక్కలను తపతపలాడించుకుంటూ తెల్ల కొంగలగుంపు ఒక్కసారిగా పైకిలేచి,—...కాదేవి మెడలో మల్లెదండల హారం లాగా—ఎటో ఎగిరిపోయాయి.

నాగరత్నం గడ్డిమోపు నెత్తిమీద పెట్టుకొని గబగబ నడుస్తోంది. ఇవాళ మరీ ఆలస్యం అయిందాయె, ఈ పాటికి అక్కడ మోపులన్నీ అమ్ముడుపోయి వుంటాయి. ఏం ధర ...తుందో ఏమిటో!—అని అనుకొంటూ, ...రి మాగాణులు దాటి, రోడ్డున పడింది. మళ్ళీ ...గా మోపుకు ధర రాకపోతే, ఇంకెవ్వరి ...పు కొస్తుందిలే అని అనుకొని, తృప్తిగా ...వ్వకుంది.

ఇవాళ దళపతిగాడు అడ్డగించకపోతే ...ంత జాగయ్యేదికాదు. అడ్డగించాడంటే, ...రి అడ్డగించడు! ఏ రోజుకారోజు డబ్బు ...వ్వకుండా ఆడితోటలో గడ్డి ...స్తున్నా. అందరి దగ్గరా ...కాయించి, ...చ్చిన చొప్పున వసూలు చేస్తున్నాడు ...జా తియ్యటి కబుర్లు చెప్పుతుంటే, చల్ల...కి ఊరుకుంటున్నాడు. మరీయాళ ఆడికేం ...చ్చిందో ఏమిటో! బేడ ఇస్తేనేకాని గడ్డి ...యటానికి వీలులేదని అటకాయించాడు. వచ్చే పదణాల డబ్బుల్లో సీడికి బేడ ఇస్తే—ఇంక నూకలు, పై ఖర్చు మాట! సీతాలు, లచ్చోళ్ళు మోపులెత్తుకు పోయిచాలసేపయిందాయె ఈపాటికి మోపులమ్ముకొని, బయదేరివుంటారు. ఇంతకీ అచలపాయిగాడు చేశాడు. 'భేషన్నా ఇయ్య— లేకపోతే...' అంటూ చెయిపట్టుకున్నాడా వచ్చినోడు. అడ్ని బులిపించి మెప్పించేతలికి వచ్చినంత పనైంది. ఏంటో ఈ మొగాళ్లు ముందు పాడిచేసేటట్లు మాటాడుతారు. తీరా ఆడదాని పెంకు తగిలితే చల్లబడి. జావలాగా జారిపోతారు ఈ వెర్రిమొగాల మొగోళ్ళు!

ఇలా అనుకొంటూ రైలుకట్ట దగ్గర కొచ్చింది నాగరత్నం. అప్పుడే గొలుసు అడ్డంగా కట్టాడు ఆకాకిబట్టల వెంకాయి గాడు.

“ఈ బండీ ఇప్పుడే పోవాలా?” అని, తిట్టుకుంటూ మోపుకిందపడేసింది. వెంకాయిగాడు పచ్చదీపం పట్టుకొని, అటు ఇటు ఊపుతూ, నాగరత్నం మొగం వెపు చూపించాడు. కళ్లకు చేతులు అడ్డుపెట్టుకొని, దీపం వెలుగు మొగాన తాకకుండా ఆపింది. బండి బడ బడ వెళ్లిపోయింది.

వెంకాయి నవ్వుతూ “ఇయాళ ఇంత ఆలస్యం అయిందేం నాగులూ?” అన్నాడు.

“అయిందిగాని, గొలుసుతియ్ వెర్రి మొగమా!” అంటూ నాగరత్నం మోపు నెత్తిన ఎత్తుకోపోయింది.

వెంకాయి చెయ్యేసి మోపు ఎత్తాడు. నాగరత్నం భుజంపట్టుకొని ఇలా అన్నాడు.

“ఇవాళ రేపు అంటూ రోజులు గడపటమే గాని నావూసే నీకు పట్టడంలా”

“సరేగాని, గొలుసు తప్పించు”

“ఇంతకీ నామనస్సు తీర్చి చెప్పవేం?” అంటూ చేయి పట్టుకున్నాడు.

“ఎల్లండి—ఏకాదశి నాడు—”

చేయి విసిరికొట్టి, వయ్యారంగా గేటు దగ్గర కొచ్చింది. వెంకాయి గొలుసు లాగాడు.

నాగరత్నం కట్టదాటి, రెండు అడుగులేసి ఆగి,

“పువాకు కాడుంటే ఒకటియ్యరా!” అంది.

వెంకాయి బొడ్లోనుంచి రెండుకాడలు తీసి, నాగరత్నానికి ఇస్తూ “ఒసేయ్ ఈయాళ మనయవారం తేలాల్సిందే! ఈడే కాసి వుంటా—నీవు సరుకులు తీసికొని గూడేనికి పోయేటప్పుడు—ఓఁ తప్పదు—” అన్నాడు.

“సరేలేవోయ్ వెంకాయ్,” అంటూ, అడిచేతిలోని కాడలు లాక్కొని, వయ్యారంగా ముందుకు సాగిపోయింది.

ఈ వెంకాయిగాడికి ఇంకా పెండ్లి

కాలా తండ్రి ముసిలోడు అవటంతో, ఆ రైలుగేటుకాడ ఉద్యోగం వచ్చింది. తల్లి వీడి చిన్నతనంలోనే చచ్చిపోయింది. తండ్రికూడ ఇవాళ, రేపు అన్నట్లుగా ఉన్నాడు. వెంకాయికి గడ్డిమోపుల వాళ్లందరు పరిచయమే! అసలు నాగరత్నాన్ని నాకే మనువు చేసుకుందాం అనుకున్నాడు. కాని, అది వాళ్ల గూడెంలో మరొకడికి మనస్సిచ్చి, వాడ్ని కట్టుకుంది. ఐనా, వెంకాయి ఇప్పటికీ నాగరత్నం వెంటపడటం మానలా. అదంటే వాడికి చెప్పలేనంత మోజు. అది ఏమడిగినా కాదనక, లేదనక ఇచ్చేస్తాడు.

నాగరత్నం వీడి విషయంలో అవును అనదు; కాదనదు. ఇదిగో రేపు, మాపు అని గడుపుకొస్తోంది. దాని మిడిసిపోయే అందంముందు, గుండెలను పడిసికొట్టే చిరునగవుముందు–వెంకాయిగాడు ఎప్పుడు తల వంచవల్సిందే! వాడు రోజుకు రెండు మూడు పువాకు కాడలు, పండుగలకు పచ్చాలకు గాజుల డబ్బులు, అప్పుడప్పుడు సినిమా ఖర్చులు సమర్పించుకుంటున్నాడు. నాగరత్నం ఊరించి మురిపిస్తోందేగాని, వీడి మోజు తీర్చటం లేదు.

నాగరత్నం ఊళ్ళోకి వచ్చేసరికి, అక్కడ మోపులన్నీ అమ్ముడుపోయాయి; కొనే వాళ్ళుకూడ ఎవరూ లేరు. నాగరత్నం మోపు దించుకొని, లైటుస్తంభానికి ఆనుకొని నిల్చుంది. చెరిగిన వెంట్రుకలను మునిగోళ్ళతో సరిచేసకొని, చెంపపిన్నులను ఊడదిసి మరల పెట్టుకుంది.

ఎదురుగుండా దిగాలుమంటున్న గంగానమ్మ రావిచెట్టు వంక చూచింది. ఆరోజు ఆలస్యానికి కారకుడైన దళపతిని మళ్ళీ ఒకసారి మనస్సులో తిట్టుకుంది. ప్రతిరోజు తన మోపు దింపగానే పోగాండ్లందరు ముట్టేసేవాళ్ళు. వాళ్ళతో సరాగాలు, పరాచికాలు ఆడుతుంటే, మోపు ధర తనకు తెలియకుండానే పెరిగిపోతూండేది. మిడిసిపోయే నాగరత్నం అందం, సరసాలు అందర్ని ఆకర్షిస్తాయి. అందువల్లే అది తెచ్చే గడ్డి మంచిది కాకపోయినా, దాని మోపుకు అందరి మోపులకంటే ఎక్కువ ధర పలుకుతుంది.

వచ్చి అరగంటైనా మోపు అడిగేవాళ్లే కన్పించలేదు. ఇక, వాట్టి! మోపు ఎత్తుకొని ఇంటికి పోవాల్సిందే అని అనుకొంటున్న సమయంలో ఒక యువకుడు అక్కడికొచ్చాడు. అతన్ని చూచి నాగరత్నం చిరునవ్వు నవ్వింది; ఆనవ్వు తంగేడిపూలు పూచినట్లుంది. వీధిదీపం కాంతిపడి నాగరత్నం పల్లటి చెంప తళతళలాడింది. ఆ నున్నటి చెంప తళతళలు చూడగానే ఆ యువకుని హృదయం కలకలలాడింది.

"ఏఁవండి మోపు కావాలా?" అడిగింది నాగరత్నం.

"ఊఁ– ఎంతకిస్తావు?" అని అడిగాడు.

"పదణాలు—మంచిగడ్డి—"

"సరే, ఎత్తుకో—"

ఇద్దరూ శివాలయంవీధి వైపుగాపోయారు. ఆయువకుడు బ్రాహ్మలకుర్రాడు. ఆ ఊరి హైస్కూలులో ఎస్సెస్సెల్సి చదువుతున్నాడు; పేరు రామారావు. యౌవనం వికసించే తొలిదినాలు! ఆడదాని అందం చూడగానే, హృదయంలో గడబిడ కలిగే మధురదినాలుఅవి! ప్రతిరోజూ నాగరత్నాన్ని చూడందే ఉండలేడు. ఎక్కువగా నాగరత్నం మోపు లేకొంటాడు. మనస్సు విప్పి చెప్పలేక మథనపడుతున్నాడు. ఇదంతా నాగరత్నానికి తెలుసు. తన అందం పందెంలో ఆ అమాయకుడ్ని ఒకఆట ఆడిస్తోంది.

గొడసావిట్లో మోపుపడేసి, తలవాకిట్లోకివచ్చింది. అక్కడ సైటుక్వీన్ పూలు నక్షత్రకాంతిలో తళతళలాడుతూ, గాలిలో సువాసనలను కలుపుతున్నాయి. నాగరత్నం ఎగిరెగిరి ఒక పూలగుత్తి కోసింది; అంతకుముందు తన తలలో వాడిపోయిన తంగేడిపూలు తీసి అవతలపారవేసి,





ఈ ఋత్తిని పెట్టకుంది. ఇదంతా రామారావు చూస్తూనేవున్నాడు. అర్థంకాని తియ్యటి ఉద్వేగంలో ఊగిపోతున్నాడు.

"ఏంటి అట్టా చూస్తున్నారు? డబ్బు లిప్పించండి" అంది.

రూపాయిబిళ్ళ ఇచ్చాడు. దాన్ని తీసి కొంటూ, తనచేతి వేళ్ళను రామారావుచేతికి తాకించింది. ఆ తాకిడి అతడు ఉక్కిరి బిక్కిరైపోయాడు.

"నా దగ్గర చిల్లర డబ్బులు లేవండి." బిక్కిరి, బిక్కిరి చూపులు చూస్తూ, వంకర నవ్వులు నవ్వింది.

"ఫర్వాలేదులే - ఉంచుకో—" తడి ఆరుతున్న గొంతుతో అన్నాడు.

తృప్తిగా నవ్వుతుంటూ వెళ్ళిపోయింది. చేతిలోని కర్రతిప్పుకుంటూ, వయ్యారంగా వెళ్ళుతున్న నాగరత్నాన్ని వీధి మలుపు తిరిగే వరకూ చూస్తూ నిల్చున్నాడు ఆ సూడెంటు పుర్రోడు.

* * *

తొందరతొందరగా నడుస్తూ పావుకాయ చెంగయ్య కొట్టకెళ్ళింది - సరుకులు కొనుక్కోటానికి. అప్పుడు కొట్టుమీద పావుకాయ కొడుకు సుబ్బారాయుడు ఉన్నాడు.

నాగరత్నాన్ని చూడగానే ఏనుగు గున్నంత ఉన్న సుబ్బారాయుడు - సంతోషంతో అంతెకంతయ్యాడు.

"ఏమే నాగరత్నం ఇవాళ ఇంతఆలస్యంగా వచ్చావే? మీ వాళ్ళిందరూవెళ్ళి జాము సేపైందిగా?" అన్నాడు.

"అయిందిలేగాని, శేరునూకలు పొయ్," అంటూ చెంగుపట్టి, సుబ్బారాయుడివంక ములుకుల్లాంటి చూపులు విసురుతూ నిలిచింది. రాయుడుగుండె కొస్తా కలుక్కుమంది.

"నూకలకూడు ఏం తింటావు నీబొంద! పట్టు—"అంటూ ఒకటో నెంబరు వంక పన్నాలు—శేరు ముప్పావలా రకం— పోశాడు.

బియ్యంపోసి, భుజంపట్టకొని, "రెండో ఆటకు సినిమాకేరా కొస్తావా?" అన్నాడు.

నాగరత్నం ముద్దుగామూల్గి, కొయిసిరి కొటి, "అదిగో, మీ అయ్య వస్తున్నాడు-" అంది.

సుబ్బారాయుడు భయంతో వణికిపోయాడు. సరుకు మార్చాని, గట్టిగా "ఇంకేం కావాలో చెప్పవమ్మా—" మామూలు వ్యాపార కంఠంతో అన్నాడు.

నాగరత్నం పకపకనవ్వి, "ఓరి వీధియం దొంగలుతోలా—" అంది.

సుబ్బారాయుడు వెనక్కు తిరిగి చూశాడు. వల్లె మొగం తెల్లబడింది. "బలేదానివే— నిజంగానే అయ్యవస్తున్నా డేమోనని హడలి చచ్చాను" అన్నాడు.

నాగరత్నం విరగబడి నవ్వుతుంది. సుబ్బారాయుడుకు ఆనవ్వు చిల్లరడబ్బుల సంచిని ఇనప్పెట్టెలోకి కుమ్మరించినట్లుంది. అడక్కుండానే ఇంకా ఉప్పు, పప్పు, మిరపకాయలు—ఇవి, ఇవి అన్నీ చెంగులో పడేశాడు.

ఇంతల్లో నిజంగానే పావుకాయ చెంగయ్య వచ్చాడు. సుబ్బారాయుడు గప్‌చిప్. నాగరత్నం చెంగయ్యకు సరికొత్తనవ్వు విసిరింది. చెంగయ్య నాలికతో పెదిమలు తడుపుకున్నాడు. ఇటువైపు చూశాడు. కొడుకు దిష్టిబొమ్మలాగా కన్పించాడు.

"ఏంరా గరటాలుకు రెండు ఉప్పుకట్టలు వెయ్యమన్నా-మరి వేశావా?"

"ఓ జాంసేపైంది-"

"మరి పైకమో?"

"ఇయ్యలా. సందకాడ రమ్మన్నాడు"

"మరింకా కూకున్నావేంరా వెర్రి మొగమా? వెళ్ళి వసూలుచేసుకురాక-పోఁ వెళ్ళు-" అన్నాడు.

సుబ్బారాయుడు వాళ్ళ అయ్యవంక, నాగరత్నంవంక చూస్తూ, గొణుక్కుంటూ గల్లాదగ్గరనుండి లేచాడు.

చెంగయ్య పళ్ళుఅంతా కళ్ళుచేసుకొని, నాగరత్నంవంక చూస్తూ, "దీనికి వెచ్చం ఎంత ఇచ్చావే?" అన్నాడు.

"సుబ్బారాయుడు కాసేపు బుర్ర గోక్కొని, "ఆఁ ఎంత-బేడకానీది" అని బయటికి వెళ్ళాడు.

ఈ మాటవిని నవ్వుకుంది. రూపాయి ఇస్తూ, "మీ డబ్బులు తీసికొని, మిగిలిన డబ్బులిప్పించండి" అంది.

"నీదగ్గర తేవకానీ తీసికోమంటావా వెర్రి మొగమా?"

"ఈ ఉట్టుటిమాటలుకేం తక్కెగాని— డబ్బులు తీసుకో—" పెడసరంగా అంది.

"ఉట్టి మాట లేందే వెర్రి మొగమా! నీకేం గావాలో చెప్పు. పటిక బెల్లం


## జమ్మి వారి "లివర్ క్యూర్"

పసిబిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

క్రమమైన నెలవారి కార్యక్రమం.

పసిపాపల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు మా ఖాతాదారుల సుఖ, సౌఖ్యముల నిమిత్తము, మా డాక్టరుగారు యీక్రింది ప్రదేశములలో ప్రతి నెల నిర్ణీతమైన తేదీలలోను, గంటలలోను, తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.

| స్థలము | తేదీ | వేళ | అడ్రసు |
|---|---|---|---|
| నెల్లూరు | 6 | ఉ॥ 9-11 | అజంతా హోటల్, ట్రంకురోడ్. |
| సికిందరాబాద్ | 8 | ఉ॥ 9-12 | తాజ్ మహల్ హోటల్, సరోజినీదేవిరోడ్. |
| హైదరాబాద్ | 9 | ఉ॥ 9-12 | న్యూతాజ్ మహల్ హోటల్, సుల్తాన్‌బజార్. |
| తెనాలి | 12 | ఉ॥ 9-11 | కన్యకాపరమేశ్వరి సత్రం. |
| గుంటూరు | 14 | ఉ॥ 9-11 | మెసర్సు మెడికల్ స్టోర్సు, కొత్తపేట. |
| మచిలీపట్నం | 16 | ఉ॥ 9-11 | మెసర్సు ఆనంద ఫార్మసీ, కెమిస్ట్సు, మెయిన్‌రోడ్. |
| రాజమండ్రి | 19 | ఉ॥ 9-11 | మెసర్సు ఈశ్వరదాస్ & కంపెని, జాండు కం॥ ఏజెంట్లు, 8/101 ఇన్నీస్ పేట. |
| భీమవరం | 20 | ఉ॥ 9-11 | మెసర్సు ప్రసాద్ సన్సు&కం, కెమిస్ట్సు, |
| జంషడ్‌పూర్ | 15 | ఉ॥ 9-11 సా॥ 4-6 | సిటీ కెమిస్ట్సు, సాకీచి. |
| ఖరగ్‌పూరు | | ఉ॥ 9-11 సా॥ 3-5 | మెసర్సు యునైటెడ్ మెడికల్ స్టోర్సు, కెమిస్ట్సు & డ్రగిస్ట్సు: ఎన్. టి. ఇ. 155, రైల్వే మార్కెటు. |

## జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

మద్రాసు-4.

బ్రాంచీలు:

| | | |
|---|---|---|
| గుండా కృష్ణమూర్తి బిల్డింగ్ 17/829, నాగేశ్వరరావు పంతులురోడ్, విజయవాడ-2. | కొరుగంటివారి వీధి, విజయనగరం సిటీ, | 132/1, మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా. |

పెట్టనా ?"

"పటిక బెల్లం వద్దు. ఇటిక బెల్లం వద్దు. నేను పోతుండా—" అంటూ రూపాయి బిళ్లను మళ్ళా రొంటిని దోపింది.

"అట్టా దులిపేసుకు పోతా వేంటే వెర్రి మొగమా ! ఇదిగో ఈ సబ్బుబిళ్ల తీసికో. మాంచి సువాసనగా వుంటుంది. నీ వంటికి రుద్దుకో," అంటూ లక్సుసబ్బు ఒకటి ఇచ్చాడు.

నాగరత్నం సబ్బు తీసికొని, కళ్ళతో నవ్వి, వయ్యారంగా వెళ్ళిపోయింది.

వెళ్ళిపోతున్న నాగరత్నాన్ని చూస్తూ, "మడి సంటే అలా బందోబస్తుగా ఉండాలి —మా ఇంటిదీ ఉంది—తగ లెయ్యనా ?" అపుకోలేక పైకి అనేశాడు.

ఈ మాటను అప్పుడే దుకాణంలోకి వస్తున్న ఇంటావిడ విని, ఒక మేఘగర్జన చేసింది. రంగయ్య వెనక్కు చూచి, గతుక్కుమని చతికలపడ్డాడు.

## 2

నాగరత్నం గుడిసె కొచ్చేసరికి గూడెం వాళ్ళందరు నిదర్లు పోతున్నారు. ఆ గూడెన్ని నల్లటి చీకటి కౌగిలించుకుంది. అక్కడక్కడ మేకపిల్లల మేమేలు, ఎక్కడెక్కడో కుక్కల మొరుగుళ్లు విన్పిస్తున్నాయి. ఈ పాటికి తనమొగుడు గుడిసె కొచ్చి, తను లేకపోయేసరికి కోపంతో కుతకుత లాడుతూంటాడు; కూడుకూడ వండలేదు. ఏమైనా ఇవాళ తనకు తిట్లు, దెబ్బలు తప్పవనుకుంటూ వచ్చింది. తీరా గుడిసె కొచ్చేసరికి తన మొగుడు జాడే లేదు. తడికతలుపు లాగి మూడదీసి లోపలి కెళ్ళింది. కిరసనాయిలుబుడ్డి వెలిగించి, గబగబ కూడు వండటం మొదలుపెట్టింది ఏకొద్ది పాటి అలికిడైనా, మొగుడొచ్చాడేమోనని బయటకొచ్చి తొంగిచూస్తోంది.

అన్నం వండటం ఐయింది. తన మొగుడు ఇంకా రాలేదు. పొద్దుటాల నూరిన గొడ్డుకారం ఉంది. సన్నబియ్యం వన్నం—నచ్చి నోడు ఆవురావురుమంటూ కుండెడు ఖాళీ చేస్తాడు అనుకొంటూ తనలో తాను నవ్వుకుంది. ఆ నవ్వులో తన మొగుడి మీదున్న మమత వెల్లివిరిసింది. తెల్లారగట్ట తిన్న కూడు—ఈ పాటివరకూ తిండితిప్పలు లేకుండా ఎక్కడెక్కడ బలాదూరు తిరుగుతున్నాడో ? దమ్మిడి సంపాదన లేకపోయినా, అయ్యగారికి నీటుకేం తక్కువలేదు. ఏ కలుపాకలదగ్గర పాతేసుకుపోయాడో ?

సన్నబియ్యపన్నంలోకి వంకాయ కూరుంటే తన మొగుడికెంత యిష్టం! పాపం, తిరిగి తిరిగి ఆకలిగా ఉంటాడు; వంకాయకూరకూడా చేస్తే బాగా తింటాడు అని దొడ్లోకి వెళ్ళింది. అప్పుడే చంద్రుడు ఎఱ్ఱగా పైకిలేస్తూ, తేవురునిండిన వెలుగులను విరజిమ్ముతున్నాడు. దొడ్లోని వంగ మొక్కల్లో వెదికివెదికి నాలు లేతవంకాయలు కోసింది.

కూర వండటం పూర్తిఅయినా, నాగరత్నం మొగుడు రాలేదు. కూర, అన్నం వండేసరికి, కుండలోని నీళ్ళు బాగా సలసల కాగివున్నాయి. రెండు చెంబుల నీళ్ళు పోసుకొనేసరికి, ప్రాణానికి ఎంతో హాయి అనిపించింది. షావుకారిచ్చిన సబ్బుతో వళ్ళు రుద్దుకుంది. సబ్బువాసనలువంటేని పులుముకున్నాయి. ఆడొచ్చి తన్ను గట్టిగా కావులేసుకొని, ఈ వాసనలు చూచి ఇదైపోతాడు. మనస్సు ఆ ధ్యాస వైపు మళ్ళేసరికి వళ్ళు గగుర్పొడిచింది. గుడిసెబయట కొచ్చింది. తెల్లటి వెన్నెలతో బయటంతా విరగ్గాచిన మల్లెపందిరిలా వుంది. ఆవెన్నెట్లో గాలి చల్లగా వంటికి తాకుతుంటే, ప్రాణం ఎక్కడెక్కడికో ఎగిరిపోతోంది. తల్లోనిపూలు, వంటికి పూసుకున్న సబ్బువాసనలు,నిశ్శబ్దం, చక్కదనాల మరి చంద్రుడు, దక్షిణపుగాలి, కవకవలాడుతున్న నాగరత్నం వయస్సు—ఇవన్ని దానిమనస్సును మొగుడి ఆలోచనలతో నింపేశాయి. వాడి కోరమీసాలు, జులపాల జుట్టు, కండలుతిరిగిన శరీరం, చేతిలోని బాణాకర్ర — ఈ వేషమంతా దాని కండ్లెదుట మెదిలి, చక్కలిగింతలు పెట్టింది.

కుక్కిమంచం తెచ్చుకొని, గుడిసెముందు చింతచెట్టు కింద పండుకొంది. చెటుకొమ్మల సందులనుండి ముగురు వెన్నెలలు చెదిరి దానిమీద పడుతున్నాయి చల్లగాలికి, చింతపూలు జలజల మీద రాలుతున్నాయి. నాగరత్నం ఒకపువ్వును చేతితో నలిపి వాసన చూచింది; వగరవాసన వచ్చింది.

ఎందుకో వెంకాయిగాడు జ్ఞాపకొచ్చాడు. ఊళ్లోనుండి గూడేనికొస్తుంటే, చీకట్లో చింతచెట్టు చాటునుండి వచ్చి, గట్టిగా వాటేసుకున్నాడు. తొణుకుతున్న గొంతుతో "ఏమైనావరే, ఇప్పుడుతప్పదే నాగులు", అంటూ వణుకుతున్న పెదాల్ని తనచెంపలకు ఆనిచ్చాడు. విడిపించుకోవాలని ప్రయత్నం చేసిందికాని, వాడు పట్టిపట్టు సడలనియ్యలేదు.

"నీకు దన్నం పెడతా వదలరా వెంకాయీ! నేను చెప్పేది వినరా— నేను ఇయ్యాలి వరకూ ఎక్కడా సెడలా—నిప్పులాంటి దాన్ని—నా మావకు అన్యాయం చేయలేను ...నీకు చెల్లెలులాంటి దాన్ని...వదలరా వెంకాయి..." అని తాను జాలిగా వేడుకొంది.

ఈమాట వెంకాయి గుండెలమీద చెరనాకోలలాగా మోగింది. పట్టువిడుస్తు, "మరెంతో నంజవేసాలు! మనుసున్న దానిలా తిమతిలాడోలకపోసేదానివి," అంటూ మెల్లిదిగా గొణిగాడు.

"మరి, నీవు వడి సస్తుంటే ఏం సెయ్యమంటావురా?" నీళ్లు నమిలింది.

"సస్తుంటే—" ఏదో అనబోయి, "ఛీ పోవే, నంజకానా—" అని, చీకట్లోకి దూసుకుపోయాడు.

అంత లేలికగా వదులుతాడనుకోలా. అది మంచితనం తలుసుకొంటుంటే తన కళ్ళు చెమ్మగిలాయి.

గుడిసె ముంగిటనుండి "ఏయ్ నాగులా! ఎక్కడ సచ్చావే?" అంటూ నాగరత్నం మొగుడు గొంతు విన్పించింది.

వాడిగొంతు వినగానే దానికి పట్టుచీర కట్టుకున్నంత సంబరమైంది.

"నా దేర్నం పాడుగాను వీడొచ్చి ఎంత సేపైందో?" అనుకుంటూ లేచి వెళ్ళింది.

"ఇంతసేపుదాక ఎక్కడెక్కడ తిరుగుతున్నావు? పద-పద-కూడు పెట్టుతా—" అంది.

"కూడొద్దు; నీ మొడొద్దుగాని—సిల్లర డబ్బులుంటే పడేయ్. ఉన్న డబ్బులన్నీ ఆ సత్తిగాడు గుంజుకున్నాడు. జూదంలో పెద్ద మొనగాడి ననుకుంటున్నాడు. ఇప్పుడు మన తఢాక చూపించి, వాడి పొగరణచాలి" అంటూ మీసం మెలేశాడు.

"ఇప్పుడేం జూదం! కూడుతిని తొంగోక —ఐనా నాదగ్గర ఎర్రనేగానీ కూడ లేదు" అంటూ లోపలికి దోవతీసింది.



సుఖజీవిత సేవ
భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల పాటిలేని కీర్తికి ఒక తార్కాణము.
"మేల్ మాయిల్ మందు"
ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠరోగనివారిణి
భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ మాత్ర, లేహ్యము.
డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,
5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.

# ★ నచ్చినోడు ★

"వెధవసంజ వేషాలు వేయక, డబ్బు తిస్తావా లేదా?" రెట్టించి అడిగాడు.

"లేవని చెప్పటంలా?" అంటూ కుండలో కూడు మూకుడ్లో పెడుతోంది.

వాడసలు జూదంలో డబ్బులు పోయి వచ్చాడు; పందెకోడ తాగిన కొవుసారా కైపు ఇంకా కాస్త మిగిలివుంది. దీని పెడసరం మాటలు వినేసరికి, వాడికి అరికాలు మంట నడినెత్తికెక్కింది; కుడికాలుజాడించి నాగరత్నం నడ్డిమీద ఒక్క తన్ను తన్నాడు. అది 'అమ్మో' అంటూ ముందుకుపడింది. ముందుకుపడ్డ దానిమీద పీడుపడి, రొంటిన వున్న రూపాయిబిళ్ళ వూడలాక్కున్నాడు.

"మరేదగా అడుగుతే మాట వినవేం— ముక్కలు విరగ్గొట్టాలేం—" అంటూ బయటికి దూసుకుపోబోయాడు.

నాగరత్నం ఒక్క వుదుటున వాడి కెదురొచ్చి, వాడ్ని వాటేసుకొని ఇలా అంది:

"తీసుకుంటే తీసుకున్నావులే మావా— నా మాట విని బువ్వ తిను. పొద్దుటాల తిన్న కూడు—సన్నబియ్యపన్నం, వంకాయ కూర వండాను నీకు ఇట్టం అని. బువ్వ తినిపోంగో. జూదం లేపు ఆడుకుందువులే— అద్దరాతిరికాడ ఏడికి పోతావు మావా—"

"ఛీ! ఏడుపు మొగందానా! అడులే—" అంటూ దాన్ని ఒక్కతోపు తోసి, బయటికి పోయాడు.

నాగరత్నం తడికకు జారిగిలపడి ఏడుస్తూ కూర్చుంది.

అదే రాత్రి, అదే సమయాన—

గొడ్లకు మేతవేస్తూ, "నాగులు ఇవాళ కూడా తప్పించుకుంది. ఏమైనాసరే దాన్ని లేపు వదలకూడదు" అనుకున్నాడు చలపతి.

* * *

వెంకాయి గూడ్సుబండికి పచ్చదీపం చూపిస్తూ, నాగరత్నం తిరస్కారణను తల్చుకొని బరువుగా నిట్టూర్చాడు.

* * *

రామరావు దీపంముందు కూర్చుని చదువుకున్నాడన్నమాటేగాని, ఒక్క అక్షరం ముక్క కూడా బుర్రకెక్కడంలేదు. పేజీల్లో నాగరత్నం పూలగుర్తిని అందుకోటానికి ఎగురుతోంది...చిలిపినవ్వులు నవ్వుతోంది... క్రతిప్పుకుంటూ వయ్యారంగా నడుస్తుంది ...అర్థంకానితియ్యటి బాధలో సతమతమౌతున్నాడు.

* * *

షావుకారుగారి కొడుకు సుబ్బారాయుడు సినిమా హేరాకాడ నాగరత్నం వచ్చిందేమోనని వెతుకుతూ, అటుఇటు పచార్లుచేస్తూ, వాళ్ళయ్యకు తెలిసినవాళ్ళు కనిపిస్తే మొగం చాటుచేసుకుంటున్నాడు.

* * *

షావుకారు వెంకయ్యవాకిటున్న భార్యకు అన్నం వడిస్తూ—నాగరత్నం ధ్యాసలో ఉన్నాడు కాబోలు—"ఇంకాస్త కంది పచ్చడేయమంటావా నాగులూ?" అని, వాలిక కోరుకున్నాడు. భార్య ఉరిమురిమి చూసింది.

* * *

జూదం ఆటలో వచ్చిన దెబ్బలాటలో— సత్తిగాడు విసిరిన పెద్దరాయి తలకుతగిలి,— కారుతున్న రక్తంతో, జారుతున్న మతిలో —కిందపడి గిలగిల కొట్టుకుంటున్నాడు. నాగరత్నం మొగుడు.

* • •

నిశ్శబ్దంగా నిదురపోతున్న నాలబాడెంలో ఎక్కడో దూరంగా కుక్కలమొరుగుళ్ళు—ఆగిఆగి వస్తోన్న నాగరత్నం ఏడ్పు వెక్కిళ్ళు—చెంపలమీద ఆరిపోయిన కన్నీటిచారికలు నాగరత్నాన్ని నవ్వుకీలు చేస్తోన్నట్లుగా తీతువుల కూతలు!

గుండెల్లో అలుముకున్న విషాదంలాగా చింతచెట్టు చీకటిగుబురు!

నల్లమబ్బుకు పరమైన సన్నబియ్యపన్నం మొక్కవోయిన చంద్రుని దిగాలు మొగం! చెరిగిన కలలాగా విరిగిన అలలాగా భంగపడిన నాగరత్నం వలపు! ★

